సంతలో నీటి వసతి కరువు

- మరుగుదొడ్లు లేక ఇబ్బందులు
- వినియోగదారుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు



మానవపాడులో వారసంతకు వచ్చిన ప్రజలు

మానవపాడు: పంచాయతీలకు ఆదాయ వనరుగా ఉన్న వార సంతల్లో వసతులు కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమౌతోంది. ప్రతి బుధవారం మండల కేంద్రంలో వారసంతను నిర్వహిస్తారు. ఈ వారసంతకు వివిధ గ్రామాల నుంచి వ్యాపారులు, వివిధ గ్రామాల నుంచి రైతులు కూరగాయలను అమ్మేందుకు వస్తుంటారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక స్థలాలు, షెడ్లు లేక స్థలంలో ఇరువైపులా దేరాల లేవు. వ్యాపారులకు, సంతకు వచ్చే ప్రజలకు వార సంతల్లో కనీసం తాగు నీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కొన్ని సంవత్సరాలుగా వార సంతల్లో మౌలిక వసతులు కల్పించాలని వ్యాపారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం మానవపాడు మండల కేంద్రంలో గాంధీచౌక్ వద్ద నిర్వహించేవారు. 3సంవత్సరాలుగా రైతు వేదిక పక్కనే వార సంత నిర్వహిస్తున్నారు. సంత ఎప్పుడు మొదలవుతుందో, ఎప్పుడు అయిపోతుందో అన్నట్లు ఉంటుంది. విద్యుత్ దీపాలు లేక చీకటిమయంగా ఉంటుంది. కనీసం ఐమాక్స్ విద్యుత్ దీపాలు వేలిగిస్తే.. వారసంతం నిర్వహణకు బాగుంటుందని వ్యాపారులు వాపోతున్నారు. భారీ వర్షాల సమయంలో కూరగాయలు తడిసిపోతాయని ఆందోళన చెంతున్నారు.

సంతలోనే కొనుగోళ్లు...

మారుగూల గ్రామాల్లో నిర్వహించే వార సంతలకు పల్లెటూరి సూపర్ మార్కెట్లుగా పేరుంది. గ్రామాల్లో నిర్వహించే వారసంతల్లో కూరగాయలు, బట్టలు, నివాస నిత్యవసర సరుకులు, అన్ని వస్తువులు ఒకే చోట లభ్యమవుతాయి. మండలంలోని గోకులపాడు, చెన్నిపాడు, మానవపాడు, అమరవాయి, పెద్ద ఆముదాలపాడు, నారాయణపురం, జల్లాపురం, బోరవెల్లి, చిన్న పోతులపాడు, పెద్దపోతులపాడు, కలుకుంట్ల గ్రామాల ప్రజలు వారసంతకు వస్తుంటారు.

నీడ లేదు..



వారసంతకు వివిధ గ్రామాలకు వెళ్తుంటాను. మండల కేంద్రంలో నిర్వహించే వారసంతలో ప్రతి బుధవారం సంతకు టమాట, వంకాయలు, కాకరకాయ, వివిధ రకాల కురగాయలు, ఆకుకూరలు అమ్ముతాను. ఈ సంతలో నీడ వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి అయిందంటే ఎంతో కొంతకు అమ్ముకోని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. సరైనా విద్యుత్ దీపాలు లేక వెలుతురు సమస్యలతో తీవ్ర అవస్థలు పడుతున్నాం. అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలి.

– నాగేంద్రమ్మ, శాంతినగర్

మౌలిక వసతులు కల్పించండి



వారసంతకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు వస్తుంటారు. ఎండకాలం నీటి వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వారసంత నిర్వహణలో మౌలిక వసుతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– పెద్ద గోకారి, చెన్నిపాడు

అధికారులు చర్యలు తీసుకోవాలి



వారసంతలో అధికారులు చర్యలు తీసుకోని ప్రజలకు, వ్యాపారులకు అవసరమైన సౌకార్యలను ఏర్పాటు చేయాలి. ఎండలో సంత నిర్వహణకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ అధినంలో సంత స్థలం ఉంటుంది. అధికారులు ప్రతి వారం నిర్వహించే వారసంతను అభివృద్ధి చేసేలా వ్యాపారుస్తులకు దేరాలు, విద్యుత్ దీపాలను, మౌళిక వసతులు కలిృంచి ప్రతి ఒక్కరూ ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి.

– చిన్న రంగన్న, మానవపాడు

క్లుప్తంగా

నేడు బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

శాంతినగర్: వడ్డేపల్లి, రాజోళి ఉమ్మడి మండలాల బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం భవాని ఫంక్షన్‌హాల్లో శుక్రవారం నిర్వహించనున్నట్లు వడ్డేపల్లి మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని, కార్యక్రమానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, బీఆర్‌ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి వడ్డేపల్లి మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఓటర్ల చైతన్య సభ

గద్వాల అర్బన్: తెలంగాణ ప్రజా జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ భవనంలో శుక్రవారం ఉదయం 10గంటలకు ఓటర్ల చైతన్య సభ నిర్వహించనున్నట్లు పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు వక్తలు పాల్గొననున్నారని, అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధరూరు: మండలంలోని చింతరేవుల గ్రామానికి చెందిన మొండి ముద్దిరెడ్డి (50)అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

కరపత్రాలు పంపిణీ



గద్వాల అర్బన్: బీజేపీ ప్రభుత్వం అవలంభించిన నిరంకుశ, ప్రజావ్యతిరేక విధానాలను నిలదీయాలని గురువారం జిల్లా కేంద్రంలోని టీపీజేఏసీ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రేవతి మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ, బీఆర్‌ఎస్ పాలనల్లో వైఫల్యాలపై ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు వెంకటమ్మ, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

బీజేపీని ఓడించండి



గద్వాల అర్బన్: బీజేపీని ఓడించి ఇండియా కూటమి తరుపున పోటీ చేస్తున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని ఆశీర్వదించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నర్సింహ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులను కలిసి ప్రచారం చేశారు. అవినీతి, అక్రమాలను దాచి పెడుతున్న బీజేపీ పక్షపాత వైఖరిని కార్మికవర్గం గమనించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వీరేష్, శివ, నరేష్, శైలేష్‌కుమార్ ఉన్నారు.

చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ



కేటీదొడ్డి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. గురువారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు నందిన్నె చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్ సీఐ వరద శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రాల నుంచి తెలంగాణకు మద్యం, లిక్కర్, డబ్బులు రాకుండా అధికారులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కృష్ణారెడ్డి, సాలిబాషా, మోహన్‌రెడ్డి, ఏఎస్‌టీం సిబ్బంది ఉన్నారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

మల్దకల్: ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్‌ఐ సురేష్‌గౌడు సూచించారు. గురువారం మల్దకల్ గ్రామాలలో ఎస్‌ఐ అధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ గ్రామాలలో శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకొనేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని పురవీధుల గుండా సీఆర్పీఎఫ్ పోలీసులు తిరుగుతూ ప్రజలలో ఉన్న భయాన్ని తొలగించారు. కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల ఇంటింటి ప్రచారం



కొంకలలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

శాంతినగర్: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ, మండలంలోని ఆయా గ్రామాల్లో నేరుగా ఓటర్లను కలిసే కార్యక్రమం చేపట్టారు. కేసీఆర్ బలపరుస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కారు గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్‌ఎస్ ప్రచారం

ఎర్రవల్లిచౌరస్తా: ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 13న జరిగే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

సమస్యలు పరిష్కరించాలని కళాశాల గేటుకు తాళం



కళాశాల గేటుకు తాళం వేసి నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు.

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్, వెంకటేష్ మాట్లాడుతూ.. వర్షం పడినప్పుడు కళాశాల దారి పొడవున వర్షపు నీరు నిల్వ ఉండడం, కళాశాల భవనం గోడలు నుంచి పెచ్చులూడి పడుతుండడం, మూత్రశాలలు లేకపోవడం తదితర వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీపతినాయుడుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అశోక్, ఎస్‌ఎఫ్‌డి కన్వీనర్ నరేష్, సతీష్, రఘువంశీ, నవీన్; అనిల్, మురళీ తదితరులు ఉన్నారు.

విద్యతోపాటు కళలపై ఆసక్తి పెంచుకోవాలి

గద్వాల అర్బన్: విద్యతోపాటు కళలపై ఆసక్తి పెంచుకోవాలని డీడబ్ల్యూఓ సుధారాణి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సత్యసాయి డిగ్రీ కళాశాలలో ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, కళానైపుణ్యం శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చిత్రలేఖనం, కళానైపుణ్యంలో రాణించాలని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడుతాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చిత్రలేఖనంకు కావాల్సిన నోట్‌బుక్, పెన్సిల్, కలర్స్ పెన్సిల్స్‌లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో డీసీపీఓ నర్సింహ్మా, సీడబ్ల్యూసి మెంబర్ శైలజ, న్యాయవాది వరలక్ష్మీదేవి, గిరిబాబు, వినయ్, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



నోట్‌బుక్స్‌ను అందజేస్తున్న డీడబ్ల్యూఓ సుధారాణి

కరుణించిన వరణుడు



చిన్న తాండ్రపాడులో నిలిచిపోయిన వర్షంనీరు



శాంతినగర్‌లో వర్షానికి రోడ్లపై పారుతున్న నీరు

అయిజ: ప్రతి రోజు 40 డిగ్రీలకు పైగా ఎండ వేడిమితో అల్లాడిపోయిన ప్రజలను వరుణుడు కరిణించాడు. బుధవారం తెల్లవారుజామున మండల కేంద్రంలో, వివిధ గ్రామాల్లో ఓ మాదిరి నుంచి భారీ వర్షం కురిసింది. మండలంలో ఒక్కసారిగా భూమి చల్లారింది. చల్లగాలులు వీచడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కత్తెర పంటగా సాగుచేసిన వేరుశనుగ పంటకు వర్షం ఎంతో ఉపయోగంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ధరూరు: మండలంలో గురువారం తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. ఎండలతో ఉక్కిరిబిక్కిరి అయిన జనం తెల్లారు జామున కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. తెల్లవారు జామున 3 గంటల నుంచి 5 గంటల వరకు కుండపోత వర్షం కురిసింది.

శాంతినగర్‌లో మోస్తరు వర్షం

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌లో గురువారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. నెలరోజులుగా ప్రజలు ఎండ వేడిమికి అల్లాడిపోయారు. బుధవారం సాయంత్రం వాతావరణం చల్లబడింది. వర్షం కురవడంతో పట్టణ వాసులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం లభించింది. వర్షాలు కురుస్తున్నందున రోడ్లపై, మురుగు కాల్వలు, నీరు నిల్వ ఉండకుండా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ఉండవెల్లి: మండలంలో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. కొన్నిచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వేసవి తాపంలో ఉన్న ప్రజలు ఒక్క సారిగా వర్షం కురవడంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వర్షంతో కాస్త ఊరట

గట్టు: గురువారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో కురిసిన వర్షం కాస్త ఊరట నిచ్చింది. ఉరుములు, మెరుపులతో స్వల్ప వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వరి పంట నూర్పిడి చేసుకున్న రైతులు వ్యవసాయ పొలాల్లో ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్త పడ్డారు.

ఓటరుకు అవగాహన



ధరూరులో ఓటరు ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధి ఉపాధి కూలీలు

ధరూరు: మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని అల్వలపాడు, చింతరేవుల, మార్లబీడు, మిర్జాపురం గ్రామాల్లో గ్రామ సంఘం అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలనే దానిపై ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు ఖాజాబీ, బీఓఏ-2 పద్మ, సీసీలు నవీన్, జయరాజ్, శేఖర్, రాఘవేంద్ర, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో కరపత్రాలు పంపిణీ చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లను నమ్మి మోసపోవద్దు



అమరవాయిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

మల్దకల్: బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ప్రజలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని అమరవాయి, బిజ్వారం, పెద్దొడ్డి, కుర్తిరావల్‌చెర్వు, తాటికుంట, మేకలసోంపల్లి గ్రామాల్లో అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రత్యేక పరిశీలకురాలు సురేఖ పరిశీలించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, లక్ష్మన్, తిమ్మయ్య, తిప్పన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

ఎర్రవల్లిచౌరస్తా: కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలతో పార్లమెంట్ ఎన్నికల్లో తప్పుడు ప్రచారాలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ ఇటిక్యాల మండలాధ్యక్షుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో ఇటిక్యాల, మునుగాల, చాగాపురం, పెద్దదిన్నె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, మధుసూదన్‌గౌడ్, యుగేంధర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చిట్టిబాబు, బుచ్చిరెడ్డి, రాముడు, మైరాముడు, నర్సింహులు, రఫీ, కుమార్ ఉన్నారు.

రైతుబీమా చెక్కు పంపిణీ



బల్గెరలో రైతుబీమా చెక్కును అందజేస్తున్న జెడ్పీటీసీ శ్యామల

గట్టు: మండలంలోని బల్గెర గ్రామంలో గురువారం రైతుబీమా చెక్కును జెడ్పీటీసీ బాసు శ్యామల బాధిత కుటుంబానికి అందజేశారు. బల్గెరకు చెందిన చిన్న నర్సింహులు అనే రైతు అనారోగ్యంతో మృతి చెందాడు, రైతుబీమా రూ.5 లక్షలు మంజూరు కాగా, చిన్న నర్సింహ భార్య బోయ శాంతమ్మకు ప్రభుత్వం అందజేసిన రైతు బీమా చెక్కును జెడ్పీటీసీ, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతునాయుడులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు సామేలు, గ్రామస్తులు నూర్‌పాష, బాసు గోపాల్, నర్సింహులు, డోలు ఈరన్న, సిద్దు, ఆంజనేయులు, దేవన్న, రాములు, ఎల్లందొడ్డి రాజునాయుడు పాల్గొన్నారు.

మల్లు రవి గెలుపు కోసం కృషి చేయండి



మార్లబీడులో ఓటర్లతో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

ధరూరు: కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు అన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేకి అయిన నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ఆయన కోరారు. సీపీఐ నాయకులతో కలిసి మండలంలోని మార్లబీడు, ర్యాలంపాడు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఐటీఆర్ బయ్యారం వంటి ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ఎన్ని పోరాటాలు చేసినా పట్టించుకోలేదన్నారు. ఆదాని, అంబానీలకు కొమ్ము కాస్తూ ప్రజల ఆస్తులను అప్పనంగా అప్పజెప్పారని ఆరోపించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఇన్‌సాఫ్ సాదతుల్లా, ఉరుకుందు పాల్గొన్నారు.

మల్లు రవిని గెలిపించాలి

ధరూరు: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని, ప్రతి పక్షాల మోసపూరితమైన మాటలు నమ్మి మోసపోవద్దని, మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గద్వాల మాజీ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీదేవమ్మ అన్నారు. ఆమె మండల కాంగ్రెస్ నాయకులు జాకీర్, రాజారెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి మండల కేద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో పర్యటించారు. ధరూరు ఎంబీ చర్చిలో మహిళలు, పాస్టరమ్మతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



గోకులపాడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



గట్టులో ఉపాధి కూలీల దగ్గర ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

మానవపాడు: మండలంలోని గోకులపాడులో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నరసింహులు, ఎల్ఐసీ నరసింహులు, శ్రీనివాసులు, చెన్నిపాడులో సంజన్న, శాంతన్న, గణేష్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని గ్రామాలను అభివృద్ధి చేసుకోలన్నా, రైతులు అభివృద్ధి చెందలన్నా తప్పకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని సూచించారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం

గట్టు: నాగర్‌కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సీపీఎం జిల్లా నాయకులు వీవీ నర్సింహ, నర్మదలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆలూరు, తుమ్మలచెరువు, మాచర్ల, బల్గెర గ్రామాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గట్టులో వీవీ నర్సింహ, నర్మదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీల దగ్గరకు చేరుకుని ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసినట్లు ఆరోపించారు. కార్యక్రమంలో శాంతన్న, లక్ష్మన్న, వెంకటేష్, లక్ష్మి, పద్మ, జయమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఇందువాసి, బోయలగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గట్టు సత్యనారాయణ, కృష్ణమూర్తిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ హయాంలో మహిళలకు ప్రాధాన్యం

కేటీదొడ్డి: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీసుకోవడానికి రాష్ట్ర ప్రజలకు ఇదే సరైనా సమయమని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప అన్నారు. మండలంలోని నందిన్నె, కేటీదొడ్డి గ్రామంలోని ఎన్నికల అబ్జర్వర్ అనితతో కలిసి గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయంలో పాలన అనుభవం ఉన్న ఎంపీ అభ్యర్థి మల్లురవికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మిల్లు వీరన్న, మహదేవ్, గబ్బర్‌వీరన్న, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

మానవపాడు: మండలంలోని కొర్విపాడుకు చెందిన బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, పెద్దపోతులపాడు దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది నాయకులు, ఏ బుర్డిపాడు గ్రామం నుంచి జయరాముడు, రిటైర్డ్ వీఆర్‌ఏ రాముడు ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలను చూసి రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్‌నెంబర్ మహ్మద్ సిరాజ్, మండల అధ్యక్షుడు జగన్‌మోహన్‌నాయుడు, వెంకటేష్, భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

ధరూరు: మండల కేంద్రంలోని బీసీఎస్‌ఆర్ కాంప్లెక్స్‌లో కాంగ్రెస్ అబ్జర్వర్ మోహన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌కు చెందిన 15 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్దకల్ మండలం నేతువానిపల్లికి చెందిన కార్యకర్తలు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల అబ్జర్వర్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

శాంతినగర్: మానవపాడు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మానవపాడు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, ఏ బూడిదపాడు, పెద్ద పోతులపాడు గ్రామాలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలి



గోకులపాడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



కేటీదొడ్డి ఉపాధి కూలీలతో ప్రచారం నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్లు

మానవపాడు: కేంద్రం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని మండల అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో, గోకులపాడు, తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రఘు, రవి, నాగరాజు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

గట్టు: నాగర్‌కర్నూలు పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ తరపున మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. నాయకులు గూడురు నాగప్ప, ఆంజనేయులు, బెల్లం నర్సింహులు, తిరుమల్‌రెడ్డి, బద్రిలు ప్రచారంలో ఉన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

కేటీదొడ్డి: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేవైఎం జిల్లా ఎగ్జిక్యూట్ నెంబర్ నాగేష్ అన్నారు. గురువారం మండలంలోని నందిన్నెలో ఇంటింటి తిరుగుతూ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు కిసాన్ సమ్మాన్‌నిధి ద్వారా ఏడాదికి రూ.6 వేలు, రామాలయం నిర్మాణం చేపట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ యూత్ సభ్యులు సందీప్, శ్రీను, విశ్వనాథ్, వన్నప్ప, వెంకన్న, విజయ్‌గౌడు, భీమయ్య, తిరుపతి, శివ, చిన్న నాగేష్, దేగన్న, దేవప్ప, వెంకటేష్ ఉన్నారు.

కేటీదొడ్డి: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా మండల కేంద్రంలోని రంగాపురం, తదితర గ్రామాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్లు కృష్ణవేణి, బండల పద్మావతి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రజక జయశ్రీ, మండల అధ్యక్షుడు హన్మిరెడ్డి, రాముడు, భీమ్‌రెడ్డి, వీరేష్, గోవిందు, వీరన్న, రేణప్ప ఉన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించుకుందాం

ధరూరు: మండలంలోని కొత్తపాలెం, ధరూరు గ్రామాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుర్వ కిష్టన్న, కొత్తపాలెం ముచ్చ నర్సింహులు, సురేష్ ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఉపాధి కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు.